క్లుప్తంగా

ఉల్లంపర్రులో సినీ షూటింగ్ సందడి



నూతన సినిమా ప్రారంభోత్సవంలో పాల్గొన్న యూనిట్ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: ఉల్లంపర్రు మాంటిస్సోరిస్ స్కూల్లో శనివారం 'కలలా ఉంది ఈ క్షణం' చిత్రం ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యలమంచిలి మండలంలోని కాజ గ్రామానికి చెందిన మీసారపు వెంకీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఈ చిత్రం నిర్మాణం కానుంది. ఈ సందర్భంగా వెంకీ మాట్లాడుతూ విజయనగరంనకు చెందిన నారాయణమూర్తిరాజు, జయశ్రీ ఉషలను నూతన నటీనటులుగా ఎంపిక చేసినట్లు చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన హేమంత్, వెంకటేష్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారని, ఈ చిత్రం పాలకొల్లు, పేరుపాలెం, భీమవరం పరిసర ప్రాంతాల్లోనే తీయనున్నట్లు తెలిపారు. ఈ నెల 28 నుంచి షూటింగ్ ప్రారంభించి 15 రోజుల్లో పూర్తిచేస్తామన్నారు. తాను ఇప్పటివరకు 25 షార్ట్ ఫిలింలతోపాటు ఒక చిత్రాన్ని తెరకెక్కించినట్లు చెప్పారు.

వెండి తెర వైభవం ఆవిష్కరణ

రాజమహేంద్రవరం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో వెండి తెర వైభవం ఆవిష్కరణ

పెనుగొండ: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, ప్రముఖ రచయిత ఆచంటకు చెందిన వైట్ల కిషోర్‌కుమార్ 95 ఏళ్ల తెలుగు చలన చిత్ర వైభవంపై రచించిన వెండి తెర వైభవం సినీ గ్రంథాన్ని రాజమహేంద్రవరంలో ఆవిష్కరించారు. శనివారం ఆచంటలో కిషోర్ విలేకర్లతో మాట్లాడుతూ రాజమహేంద్రవరంలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డి మునిరత్నంనాయుడు చేతుల మీదుగా సినీ గ్రంథాన్ని ఆవిష్కరించినట్లు వివరించారు. 450 పేజీలతో 95 సంవత్సరాల తెలుగు సినీ చరిత్రను రచించడం అద్భుతమని కొనియాడారు. గ్రంథావిష్కరణ అనంతరం వైస్ చాన్సలర్ డి మునిరత్నం నాయుడును రచయిత వైట్లకిషోర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సినీ విజ్ఞాన విశారద ఎస్‌వీ రామారావు, ప్రముఖ సినీ రచయిత పి రాజేంద్ర కుమార్, ప్రముఖ సాహిత్యవేత్తలు యర్రాప్రగడ రామకృష్ణ, జీఎస్ రమణ, విశ్వవిద్యాలయ సహాయ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నట్లు తెలిపారు.

నిరుద్యోగులకు బాబు ద్రోహం

- ఉపాధి లేదు.. నిరుద్యోగ భృతి ఇవ్వరు
- అటకెక్కిన కౌశలం పథకం
- గగ్గోలు పెడుతున్న యువత

దెందులూరు: నిరుద్యోగ యువతను చంద్రబాబు మరోసారి మోసం చేశారు. సూపర్ సిక్స్ ఎన్నికల హామీల్లో భాగంగా నిరుద్యోగులకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఇప్పటివరకు అమలు చేయలేదు. అంతేకాకుండా నిరుద్యోగులకు ఇంటి నుంచే పని కల్పిస్తామని 'కౌశలం' పథకం పేరిట హడావుడి చేసి ఇప్పుడు దాని ఊసే ఎత్తడం లేదు. దీంతో ఉపాధి లేక, నిరుద్యోగ భృతి అందక నిరుద్యోగ యువత గగ్గోలు పెడుతున్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు లక్షలకు పైచిలుకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగులను ఆదుకోగా చంద్రబాబు ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించలేక, నిరుద్యోగ భృతి అందించక తమకు చేసిన మోసంపై నిరుద్యోగ యువత మండిపడుతున్నారు.

కౌశలం సర్వేలు ఏమయ్యాయి

పదో తరగతి ఆపైన చదువుకున్న 18 ఏళ్ల పైబడిన వారికి ఇంటి నుంచి పనిచేసుకునే విధంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని గత ఏడాది కౌశలం పథకం పేరుతో కూటమి ప్రభుత్వం హడావుడి సర్వేలు చేసింది. సర్వేల్లో భాగంగా ఐటీఐ, డిప్లమో, గ్రాడ్యుయేషన్, పీజీ, పీహెచ్‌డీ తదితర విభాగాల నుంచి జిల్లా వ్యాప్తంగా సుమారు 1,37,745 మంది నిరుద్యోగ యువత ఇంటి నుంచి పనిచేసుకునేందుకు దరఖాస్తులు చేసుకున్నారు. వీరికి శిక్షణతో పాటు శిక్షణ కాలంలో కొంత మొత్తాన్ని చెల్లిస్తామని ప్రకటనలు చేశారు. అయితే ఈ సర్వేలు ఏమయ్యాయో, ఎందరికి ఇంటి నుంచి పనిచేసుకునే అవకాశం కల్పించారో అధికారులకే ఎరుక.

నిరుద్యోగ భృతిపై కానరాని ప్రస్తావన

అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.మూడు వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ భృతి అమలు చేయకపోగా పలు దపాలుగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సైతం నిరుద్యోగ భృతికి ఒక్క రూపాయి కేటాయించలేదు. సీఎం చంద్రబాబు జిల్లా పర్యటనలో నిరుద్యోగ భృతి కోసం మాట్లాడకపోవడంతో నిరుద్యోగ యువత గగ్గోలు పెడుతున్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో సుమారు 7,30,210 మంది నిరుద్యోగ యువతకు భృతి అందజేయాల్సి ఉంది.

మోసం.. చంద్రబాబు నైజం

మోసం చేయడం చంద్రబాబు నైజం. గతంలో కూడా నిరుద్యోగ భృతి ఇస్తామని నిరుద్యోగ యువతను మోసం చేశారు. ఇప్పుడు అదే పరిస్థితి కన్పిస్తోంది. తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టుల్లో ఉద్యోగాలను భర్తీ చేయాలి. నిరుద్యోగ యువతకు భృతి కల్పించాలి.

– మోర్ల సాయి, నిరుద్యోగి

హామీ అమలు చేయాలి

చంద్రబాబు ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ అమలు చేయాలి. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పెండింగ్ మొత్తం చెల్లించాలి. ఇప్పటికైనా నిరుద్యోగ భృతి అమలు చేయకపోతే పార్టీ అధిష్టానం దృష్టిలో పెట్టి న్యాయ పోరాటం చేస్తాం.

– గొల్ల కిరణ్, నిరుద్యోగి

దగా చేయడం తగదు

స్వయం ఉపాధి లేక, నిరుద్యోగ భృతి రాక నిరుద్యోగులు, వారిపై ఆధారపడుతున్న కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. చంద్రబాబు ప్రభుత్వం నిరుద్యోగులను దగా చేయడం తగదు. నిరుద్యోగ భృతి చెల్లించకపోతే భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా ప్రకటిస్తాం.

– బోరా మురళి, నిరుద్యోగి, దెందులూరు

వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పెండ్యాల అభిషేక్

టి.నరసాపురం : పోలవరం నియోజకవర్గం టి.నరసాపురం మండలం బొర్రంపాలెంకు చెందిన పెండ్యాల అభిషేక్‌ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం అధికారికంగా ప్రకటించింది. మెట్టప్రాంతానికి చెందిన ప్రముఖ రాజకీయ కుటుంబ వారసుడైన పెండ్యాల అభిషేక్ నిరంతరం సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై పోరాడుతూ గుర్తింపు సంపాదించుకున్నారు. ఎంబీఏ పూర్తి చేసిన అభిషేక్ 2019లో స్వచ్ఛ సేవా చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించి పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

నాట్యం చేస్తూ గిరి ప్రదక్షిణ

జంగారెడ్డిగూడెం: పట్టణంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని జ్యోషితసాయి ప్రియ శనివారం పారిజాతగిరి ఏడుకొండలు నాట్యం చేస్తూ గిరి ప్రదక్షిణ చేసి వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుంది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అల్లూరి రామకృష్ణ, ఆలయ ఈవో కలగర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆమెను ప్రసాదాలు, వేదాశీర్వాదంతో సత్కరించారు. ఆలయానికి వివిధ సేవల ద్వారా రూ.1,29,000 ఆదాయం లభించినట్లు ఈవో తెలియజేశారు.

డిప్యూటీ స్పీకర్ ఆగడాలను అరికట్టాలి

ఉణుదుర్రులో కూల్చేసిన ఇళ్ల శిథిలాలను పరిశీలిస్తున్న వివిధ సంఘాల నేతలు

ఉండి: డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆగడాలను అరికట్టకుంటే కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని వ్యవసాయకార్మిక సంఘం, కేవీపీఎస్, చేతివృత్తిదారుల సంఘాల నేతలు పేర్కొన్నారు. ఉణుదుర్రులో శనివారం ఆయా సంఘాల రాష్ట్ర నేతలు పర్యటించి ఇళ్లు కోల్పోయిన బాధితులను పరామర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దడాల సుబ్బారావు మాట్లాడుతూ టీడీపీ, జనసేన పార్టీలు రఘురామకృష్ణంరాజును అదుపు చేయలేకపోతున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూముల్లో పేదల ఇళ్లు ఉన్నాయని కూలదోస్తున్న వారికి, అదే ప్రభుత్వ భూముల్లోని గెస్ట్‌హౌస్‌లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. డిప్యూటీ స్పీకర్ ఆగడాలపై ఈ నెల 28వ తేదీన విజయవాడలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు.చేతివృత్తిదారుల సంఘ రాష్ట్ర కన్వీనర్ ఎం భాస్కరయ్య, వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర కోశాధికారి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ 70 ఏళ్ల నుంచి నివాసముంటున్న నిరుపేదలను రోడ్డు పడేసిన ఘనత డిప్యూటీ స్పీకర్‌కే దక్కుతుందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటే బుల్‌డోజర్ పాలన అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘ రాష్ట్ర కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి, కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కే క్రాంతిబాబు, జక్కంశెట్టి సత్యనారాయణ, సీఐటీయు జిల్లా నాయకుడు ధనికొండ శ్రీనివాస్, శేషపు ఆశిరయ్య, కిలారి తవిటినాయుడు, వీరవల్లి మాధవ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి కొండపై కుప్పకూలిన గ్రీన్ నెట్ పందిరి

ద్వారకాతిరుమల: శ్రీవారి కొండపై శనివారం ఉదయం ఉన్నట్టుండి ఒక్కసారిగా గ్రీన్ నెట్ పందిరి కుప్పకూలింది. ఆ సమయంలో అక్కడెవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. భక్తుల సౌకర్యార్థం ఇటీవల జంటగోపురాల ముందు, అలాగే దానికి అపోజిట్ రోడ్డులో గ్రీన్ నెట్ పందిళ్లను నిర్మించారు. ఇవి భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉన్నాయి. అయితే జంటగోపురాలకు అపోజిట్ రోడ్డులోని పందిరి ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ సమయంలో అక్కడ భక్తులు గాని, వారి వాహనాలు గాని ఏమీ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ఘటన జరిగిన వెంటనే ఆలయ అధికారులు స్పందించి, కూలిపోయిన పందిరిని తొలగించడంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగలేదు. అయితే పందిరి పైభాగం బరువు ఎక్కువ కావడంతో దానికున్న సపోర్ట్ పైపులు వంగిపోయి, పందిరి పడిపోయినట్టు తెలుస్తోంది.

టీడీపీ నాయకుడి నిర్వాకం

ఫెన్సింగ్ రాళ్లను చూపుతున్న బాధితుడు శ్రీనివాసరావు

ఆగిరిపల్లి: అధికారం ఉందనే అహంకారం.. తనని ఎవరు ఏమి చేస్తారని ధీమాతో ఓ టీడీపీ నేత మండలంలోని కనసానపల్లిలో పక్కనున్న పొలంలోని ఫెన్సింగ్ రాళ్లు ధ్వంసం చేశాడు. బాధితుడు బజారు శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ఇవి. కనసానపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 12/2 లో 31 సెంట్లు బజారు శ్రీనివాసరావుకు వాసతత్వపు వ్యవసాయ భూమి ఉంది. అయితే దీనిని ఆక్రమించేందుకు టీడీపీ నాయకుడు తిరుమల జగదీష్ అనే వ్యక్తి అనేక విధాలుగా శ్రీనివాసరావుని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. దీంతో కొన్ని రోజుల క్రితం తన భూమిలో ఉన్న మామిడి చెట్లు నరికివేశాడని బాధితుడు సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, ఆమె ఆదేశాల మేరకు మండల సర్వేయర్ భూమి హద్దులను గుర్తించారు. దీంతో తన పొలం చుట్టూ రెండు రోజుల క్రితం శ్రీనివాసరావు ఫెన్సింగ్ వేయించారు. అయితే తిరుమల జగదీష్ శుక్రవారం అర్ధరాత్రి పొలంలోకి అక్రమంగా ప్రవేశించి రూ.52 వేల విలువైన ఫెన్సింగ్ రాళ్లను ధ్వంసం చేసినట్లు బాధితుడు వాపోయాడు. అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని శనివారం పోలీస్ స్టేషన్లో శ్రీనివాసరావు ఫిర్యాదు చేశాడు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

కొటబొమ్మాళి వద్ద ప్రమాదానికి గురైన లారీ, చరణ్ సతీష్ నాగేంద్ర (ఫైల్)

పాలకొల్లు సెంట్రల్: శ్రీకాకుళం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ పాలకొల్లుకు చెందిన కేశవరపు చరణ్ సతీష్ నాగేంద్ర (35) మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. తల్లిదండ్రులు ఎవ్వరూ లేకపోవడంతో నాగేంద్ర పట్టణంలోని శ్రీరాంపేటలో అమ్మమ్మ వద్దే ఉంటూ భీమవరంలో ఓ ఆక్వా కంపెనీలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పది రోజుల క్రితం భీమవరం నుంచి కలకత్తాకు ఆక్వా లోడు తీసుకువెళ్లాడు. శుక్రవారం అటునుంచి బయలుదేరగా తెల్లవారుజామున శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జర్జంగి సమీపంలో జాతీయ రహదారిపై కల్వర్టును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగేంద్ర మృతి చెందాడు. మనవడి మరణ వార్తతో ఆ వృద్ధురాలు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

ధాన్యం ట్రాక్టర్ బోల్తా.. ఇద్దరికి తీవ్రగాయాలు

చాట్రాయి: ధాన్యం ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చాట్రాయి మండలంలోని టి గుడిపాడులో వరి ధాన్యం బస్తాలతో వస్తున్న ట్రాక్టర్ జయపురం, జనార్ధనవరం గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బీ రోడ్డుపై ఏర్పడిన గొయ్యిలో పడి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో చాట్రాయి గ్రామానికి చెందిన ముఠా కూలీలు రాము, అప్పారావులకు తీవ్ర గాయాలు కాగా వారిని ఆస్పత్రికి తరలించారు. కాగా ఈ రోడ్డు అడుగడుగనా పెద్ద పెద్ద గోతులతో అధ్వానంగా ఉండడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

స్టార్ హాస్పిటల్‌పై కఠిన చర్యలు తీసుకుంటాం

తణుకు స్టార్ హాస్పిటల్‌లో వైద్యుడితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ గీతాబాయ్

తణుకు అర్బన్: బాలింత మృతికి కారణమైన తణుకు స్టార్ హాస్పిటల్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో డాక్టర్ జి.గీతాబాయ్ స్పష్టం చేశారు. శనివారం స్టార్ హాస్పిటల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం బాలింత మృతి కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. స్టార్ హాస్పిటల్‌లో ఈనెల 16వ తేదీన గర్భిణిగా ఉన్న బీహార్‌కు చెందిన మహిళకు వైద్యుడు శస్త్రచికిత్స చేసి శిశువును బయటకు తీయగా 17వ తేదీన బాలింత మృతిచెందిందని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ రికార్డుల ప్రకారం గత మూడేళ్లుగా స్టార్ హాస్పిటల్ మూసివేయబడినట్లుగా నమోదైనప్పటికీ, అనధికారికంగా కొందరు పీఎంపీలతో కేసులు స్వీకరించి వైద్యం చేస్తున్నట్లు చెప్పారు. వైద్య నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘించినట్లు ప్రాథమికంగా గుర్తించినందున ఆస్పత్రిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఆస్పత్రి యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేశామని చెప్పారు. బాలింత హైదరాబాద్‌లో స్కానింగ్ చేయించుకున్నారని, రాజమండ్రిలోని ఒక హోటల్‌లో ఉండేవారని సమాచారం లభించిందని చెప్పారు. పూర్తిస్థాయి గర్భధారణ కాలం నిండకముందే ఒక ఆర్‌ఎంపీ వైద్యుడి సహకారంతో స్టార్ హాస్పిటల్‌లో శస్త్రచికిత్స చేసినట్లు చెప్పారు. ఆస్పత్రికి వచ్చిన గంట వ్యవధిలోనే శస్త్రచికిత్స చేసి శిశువుని బయటకు తీశారని తమ విచారణలో తేలిందని బంధువులు ఎవరూ రాకపోవడంతో తణుకు ప్రభుత్వాసుపత్రిలోని వైద్య బృందంచే పోస్టుమార్టం నిర్వహించి, మృతదేహం అవశేషాలను భద్రపరచామని, నమూనాలను ఫోరెన్సిక్స్ పరీక్షల నిమిత్తం పంపించినట్లు స్పష్టం చేశారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

కాళ్ల: కోపల్లెలో గుర్తు తెలియని మృతదేహం శనివారం రాత్రి లభ్యమైంది. కాళ్ల ఎస్సై ఎన్.శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ఇవి. ఆర్‌వీఆర్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న బోదెలో సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయసు గల వ్యక్తి మతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచార మిచ్చారు. మృతుని ఒంటిపై నలుపు, తెలుపు, ఇటుక రంగు టీషర్ట్, నీలం రంగు షార్ట్ ఉన్నాయని, మృతుని కుడి చేతికి రోల్డ్ గోల్డ్ కడియం ఉందని ఎస్సై చెప్పారు. వివరాలు తెలిసిన వారు 94407 96649 నంబర్‌లో సమాచారం అందించాలన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

■ తక్కువ బడ్జెట్‌లో ఇల్లు, స్థలాలు, ఫ్లాట్స్ రాజమండ్రి చుట్టు ప్రక్కల లోన్ సౌకర్యం కలదు. Noitr Required. సంప్ర : 8341854747. [C-1313353]

PLOT FOR SALE

■ Open Plot విస్తీర్ణం 4163.27 చ.గజాల ప్లాటు నెం. 622 అమ్మకానికి కలదు. APIIC గ్రోత్‌సెంటర్, గుండ్లపల్లి,ఒంగోలు జిల్లా AP. సంప్ర : సురేష్. 9133343652 [H-783697]

■ ఏలూరు అమీనాపేట చర్చి వెనుక 130 గజాలు 2 బిట్లుగా లేదా 260 గజాల ఓపెన్ ప్లాట్ అమ్మబడును. Ph: 7981575174 [SCA26012916]

FLOT FOR SALE

■ 180 sq. yds with old building west facing in Gowtami Nagar, Kovvur, EG Dist Avail for immedi-ate sale. con : 9866663340, 9908844495 [C-1313351]

Services

■ స్థిరాస్తులపై అన్ని తరగతుల వారికి మార్టిగేజ్ లోన్స్, స్థిరాస్తి లోన్ ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ప్రత్యేకంగా Govt. Emp. రిటైర్డ్ పెన్సనర్స్‌కు పర్సనల్ లోన్స్. నో సిబిల్, No IT. ఆయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ఫోన్ : 93969 99669 [V- 15484]

Wanted

■ ప్రముఖ స్కూల్ నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్, అటెండర్స్ కావలెను. సంప్ర॥ ✆ 90329 28103 [B-773933]

■ భీమవరం ప్రముఖ బేకరీలో కేక్ మాష్టర్స్ కావలెను. జీ : 50,000 ఆపైన అనుభవం బట్టి ఐసింగ్ కేక్, ఫాండెంట్ కేక్ చేయగల వార్కి ప్రాధాన్యత సెల్:✆ 888 66 26 276 [P-772899]

■ గైనకాలజిస్ట్ డాక్టర్: నిజామాబాద్ (T.G.) ప్రముఖ ఆసుపత్రిలో పనిచేయుటకు గైనకాలజిస్ట్ కావలెను. డా॥ మోహన్: 9676406544, భోజన్న: 9848066832. [SCA26012810]

■ ఏలూరు సిటీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం 30/31 రోజులకి 19000/- + PF+ ESI సౌకర్యం. సెల్ ✆ 79894 28979 [B-1303899]

■ 24 గం॥ HYD సిటీ ఇండ్లలో పిల్లలను చూసుకొనుటకు 18-50 సం॥ల లోపు స్త్రీలు కావలెను. రూమ్ ఫుడ్ ఫ్రీ, జీతం: 18-20 వేలు. ✆ : 90590 15000 [SCA26012788]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను / పేషెంట్లను చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం, జీ: 18K-20K. Ph : 9640400073, 9160900024. [SCA26012857]

■ ఆగిరిపల్లి మరియు తోటపల్లి పరిసర ప్రాంతాల్లో 12 గంటల డ్యూటీ చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 98667 93288 [B-779758]

■ కరీంనగర్ జిల్లా వేములవాడ లోని శ్రీ దత్త దేవాలయానికి బ్రాహ్మణ పూజారి కావలెను. పిల్లలకు ఉచిత విద్య, వసతి. సెల్: 81256 23880. [SCA26012913]

■ విజయవాడలో పేషెంట్‌లని పెద్దవారిని, వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు కేర్ టేకర్స్ (M/F) నర్సులు కావలెను.జీతం : up to 25K ✆Ph. 9160835559, 9912115559 [B-065]

■ ఏ బాదరాబందీ లేని ఆడ వంటమనిషి కావలెను. వయస్సు 40-50 సం॥ లోపు మరియు ఎలక్ట్రికల్ వర్క్ నేర్చుకొనుటకు హెల్పర్ కావలెను. ✆ 93921 42266 [B-254]

■ హనుమాన్‌జంక్షన్ దగ్గర, మల్లవల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో సెక్యురిటి గార్డ్స్ కావలెను. రూమ్ ఫ్రీ, 12 గం, 17000/-. + PF & ESI. Q: 10th. ✆ 88014 97437, 96423 13999 [B-106]

■ WANTED Teachers, All Subjects (6th - 10th class) Sri Vidya Nikethan, (E.M) High School, Chinakapvaram, Akividu (M)I., accomdation availble (husband & wife,) Cell : 9603180118, 9502804455. [C-1313388]

■ వినాయక హాస్పిటల్, భీమవరం నందు పనిచేయుటకు డ్యూటీ డాక్టర్స్ MBBS, Pharma D, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఎనీ డిగ్రీపాస్), అకౌంట్స్ ఆఫీసర్లు - B.Com or M.Com, స్టాఫ్ నర్సులు GNM or B.Sc నర్సింగ్, వార్డు బాయ్స్ కావలెను. సంప్రదించండి :85228 43334. [SCA26012828]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత(లు): శ్రీ గంజి రామకృష్ణ, తండ్రి : శ్రీ గంజి లక్ష్మీ నారాయణ మూర్తి, డి.నెం.17-5-29, సరహరిశెట్టి వారి వీధి, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534201. వేరొక చిరునామా: శ్రీ గంజి రామకృష్ణ, తండ్రి : శ్రీ గంజి లక్ష్మీ నారాయణ మూర్తి, డి.నెం.7-7-24/7, శ్రీ సాయి నిలయం, 2వ అంతస్తు, ఫ్లాట్ నెం.సి-1, కుముదవల్లి రోడ్డు, నరసయ్య అగ్రహారం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534201. వేరొక చిరునామా: శ్రీ గంజి రామకృష్ణ, ప్రొప్రయిటర్ : పవన్ పుత్ర ప్లాస్టిక్స్, డి.నెం. 17-3-3, గన్నాబత్తుల వారి వీధి, సోనోవిజన్ షోరూమ్ ఎదురుగా, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534201. డిమాండ్ నోటీసు తేది: 03-05-2024

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.02.05.2024 నాటికి రూ.25,77,648/- + తేది.03.05.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.(మునుపటి జమలు మినహాయించిన తరువాత).

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.18-05-2026 నాటికి రూ.33,42,346.51 పై + తేది.19.05.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం, గుణుపూడి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వద్ద రిజిష్టరు కాబడిన తేది.04.03.2020 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1127/2020 ప్రకారం శ్రీ గంజి రామకృష్ణ, తండ్రి : శ్రీ గంజి లక్ష్మీ నారాయణ మూర్తి గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: ఆస్తి షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, గుణుపూడి ఎస్.ఆర్.ఓ, భీమవరం మున్సిపల్ ఏరియా, గుణుపూడి గ్రామం వద్ద డి.నెం.7-7-24/7, ఆర్.ఎస్.నెం.301/1 లోని ఎ.3.27 సెంట్లు మొత్తంలో ఎ